పెద్దవంగర: గంట్లకుంటలో వ్యవసాయక్షేత్రంపై కమ్ముకున్న పొగమంచు

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని రహదారిపై మంచుతెరలు



పెద్దవంగర: గంట్లకుంటలో ఆరబోసిన ఎర్రబంగారంపై పొగమంచు

కమ్మేసిన పొగమంచు

లైట్లు వేసుకొని ప్రయాణించిన వాహనదారులు

ఉదయం పూట ఇళ్లకే పరిమితమైన ప్రజలు

మహబూబాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): పొగమంచు జిల్లాను కమ్మేసింది. మంగళవారం తెల్లవారు జామున 5 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు మంచుతెరలు, తీవ్రమైన చలితో జనం ఇబ్బందిపడ్డారు. దారులు కనిపించక వాహనదారులు లైట్లు వేసుకొని అతి జాగ్రత్తగా ప్రయాణించారు. పొగమంచుకు తోడు చలి వణికిస్తుండడంతో ఉదయం పూట వాకింగ్, జాగింగ్‌కు వెళ్లేవారు ఇళ్లకే పరిమితమయ్యారు. పొగమంచు కారణంగా పలు రైళ్లు ఆలస్యంగా నడిచాయి. వరంగల్ నుంచి విజయవాడ వైపు వెళ్లే కోణార్క్, క్రృష్ణా, ఇంటర్‌సిటీ, ఈస్ట్‌కోస్ట్, విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే కోణార్క్, శాతవాహన, గోల్కొండతోపాటు ఇంకొన్ని రైళ్లు ఆలస్యంగా నడిచాయి. గూడ్స్ రైళ్లు ఎక్కడికక్కడ నిలిపివేశారు. నిత్యం వేలాది మందితో కిటకిటలాడే జిల్లా కేంద్రంలో రహదారులు పొగమంచు కారణంగా బోసిపోయాయి.

మహబూబాబాద్‌లోని రైల్వేస్టేషన్‌ను కమ్మేసిన పొగమంచు

ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌కు వినతిత్రం అందిస్తున్న బాలకృష్ణ

ఉద్యమకారులపై కేసులు ఎత్తేయాలి

మరిపెడ, డిసెంబర్ 26 : తెలంగాణ ఉద్యమకారులపై తక్షణమే కేసులను ఎత్తేయాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి మరగాని బాలకృష్ణ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం మరిపెడ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత, ఇంటిస్థలం, నిరుద్యోగ భృతి తక్షణమే అందజేయాలన్నారు. కార్యక్రమంలో మహేశ్‌గౌడ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు అబ్దుల్ రషీద్, బింగి రమేశ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

గూడూరు, డిసెంబర్ 26 : బొల్లెపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు చల్లా వెంకట్‌రెడ్డి మాతృమూర్తి చల్లా వినోద (70) గత సోమవారం మృతి చెందారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెళ్లి భరత్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, జిల్లా నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, అయోధ్యపురం సర్పంచ్ గుగులోత్ తులసీరాం, బొల్లెపల్లి గ్రామ అధ్యక్షుడు హరినాయక్, వెంకటాచారి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మరిపెడలో మంత్రి పొంగులేటి..

మరిపెడ, డిసెంబర్ 26 : ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరిపెడలో కాసేపు ఆగి ప్రజలకు అభివాదం చేశారు. వరంగల్‌కు వెళ్తూ ఆయన మరిపెడలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహం వద్ద ఆగగా, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. నాయకులు ఒంటికొమ్ము యుగేంధర్‌రెడ్డి, పెండ్లి శ్రీనివాస్‌రెడ్డి, గంధసిరి అంబరీష, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, తాజుద్దీన్, అప్సర్, హాజీజ్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి

బిచ్చానాయక్ (ఫైల్)

ఇనుగుర్తి, డిసెంబర్ 26 : ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతిచెందిన ఘటన మంగళవారం మండలంలోని లాలుతండా పరిధిలోని రాముతండాలో జరిగింది. కేసముద్రం ఎస్సై వంశీధర్ కథనం ప్రకారం.. రాముతండాకు చెందిన భూక్యా బిచ్చానాయక్(45) తన పొలాన్ని దున్నించడానికి ట్రాక్టర్‌ను తీసుకెళ్తున్నాడు. చెరువుకట్ట ఎక్కే క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడగా, బిచ్చానాయక్ దాని కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతుడి భార్య సరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గ్రామసభలను విజయవంతం చేయాలి

- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కొత్తగూడ, డిసెంబర్ 26 : గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)అన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మంగళవారం మొట్టమొదటి సారిగా మండలానికి వచ్చిన ఆమెకు గ్రామాల్లో ఘనస్వాగతం పలికారు. ముందుగా గుంజేడు ముసలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టి కృషితో పని చేస్తూ అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు జరిగే గ్రామసభలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఉండే గిరిజనులను అధికారులు అక్కున చేర్చుకొని పనిచేయాలన్నారు. 14వేల అంగన్‌వాడీ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామన్నారు. మండలంలోని చిట్యాలగడ్డ, వేలుబెల్లి, కొత్తపల్లి, గోవిందాపురం గ్రామాల్లో బీబీ రోడ్ల పనులకు సీతక్క శంకుస్థాపన చేశారు. అనంతరం కలెక్టర్ శశాంక మాట్లాడారు. ఈ నెల 28 నుంచి నిర్వహించనున్న గ్రామసభలపై ఆయన అవగాహన కల్పించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు రెండు బృందాలుగా ఏర్పడి గ్రామసభల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారని, ఎవరూ ఆందోళన చెందొద్దన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో అంకిత్, మహబూబాబాద్ ఎస్పీ సంగ్రామ్‌సింగ్ జీ పాటిల్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ పుష్పలత, ఎంపీపీ విజయ, సర్పంచ్ మల్లెల రణధీర్ పాల్గొన్నారు.

కొత్తగూడలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సీతక్క

మంత్రి సీతక్కను కలిసిన ఆదివాసీ సంఘాల నాయకులు

గూడూరు, డిసెంబర్ 26 : మంత్రి సీతక్కను మంగళవారం ఆదివాసీ సంఘాలు, ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చి న ఆమెను కలిసి అపరిష్కృతంగా ఉన్న ఆదివాసీల సమస్యలు, ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 , పీసా చట్టాలు అమలయ్యేలా చూడాలని విన్నవించారు. కాంగ్రెస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఆదివాసీలకు అవకాశం కల్పించాలని కోరారు. నాయకులు ఏ వెంకన్న, ఏ నిర్మల, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వీ ఉపేందర్, ఈ సుధాకర్, మేడారం జాతర పూజారుల సంఘం అధ్యక్షుడు ఎస్ జగ్గారావు, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పీ నాగేశ్వర్‌రావు, కోయదొరల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బీ బాబుదొర, రమేశ్, పూర్ణిమ, మాజీ ఎంపీపీ ఆర్ వెంకటేశ్వర్లు, స్వర్ణ పాపారావు, పాపయ్య, సూర్యనారాయణ, వెంకన్న, వీరస్వామి, లక్ష్మణ్, వెంకన్న, సాంబయ్య పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులు ప్రారంభించాలి

గార్ల : రాంపురం పాకాల ఏటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని మంత్రి సీతక్కకు వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జీ తారాబాయి, నాయకులు జీ వెంకన్న, ఆర్ రమేశ్, జనార్దన్, వెంకటేశ్, నాగేశ్, లోకేశ్ పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

తొర్రూరు: కేరళలో అయ్యప్ప భక్తులకు ఇబ్బందులు కలుగకుండా కేరళ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తొర్రూరు మీదుగా వెళ్లిన ఆమె పట్టణంలోని పంచముఖ నాగేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే యశస్విినీరెడ్డితో మాట్లా డి తన వంతు సహకారం అందజేస్తానని చెప్పారు. అర్చకులు గీతాచార్యులు, యాదగిరి ఆచార్యులు, వేణు, రఘు, మధుశర్మ, ఆలయ కమిటీ సభ్యులు గోపురం నాగేశ్వరరావు, నాగేశ్వరావు, ప్రసాద్, నాగేంద్రాచారి, ఈ రాంబాబు పాల్గొన్నారు.

ప్రజాపాలనకు ప్రత్యేక ప్రణాళిక : కలెక్టర్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26 : జిల్లాలో ప్రజాపాలన కోసం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో మండల, జిల్లాస్థాయి అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఐదు పథకాలపై 28 నుంచి గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో దరఖాస్తులు తీసుకోవాలన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక దరఖాస్తు అందేలా, రోజుకు రెండు గ్రామాల చొప్పున సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. దరఖాస్తుతోపాటు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డ్ జిరాక్స్ ప్రతులను జత చేయాలన్నారు. వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా ఐదు కౌంటర్లను సిద్ధం చేయాలన్నారు. 28, 29న చిన్న జీపీలు, 30న పెద్ద జీపీలలో దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ప్రభుత్వమే అందిస్తుందని, ప్రజాపాలనపై గ్రామాల్లో అధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈవో రమాదేవి, డీఆర్‌డీఐ పీడీ సన్యాసయ్య, డీపీవో హరిప్రసాద్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈవోలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

ప్రజాపాలనపై ప్రత్యేక శ్రద్ధవహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ఖుర్షిద్

పెద్దవంగర, డిసెంబర్ 26 : ప్రజాపాలన గ్రామ సభలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల ప్రత్యేక అధికారి సయ్యద్ ఖుర్షీద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బీ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 28న ఎల్‌బీ తండా, బావోజీ తండా, బీసీ తండా, రెడ్డికుంట తండా, 29న రాజమాన్‌సింగ్ తండా, మోత్యాతండా, పడమటితండా, పోచారం, 30న గంట్లకుంట, బొమ్మకల్లు, కాన్వాయిగూడెం, రామచంద్రుతండా, జనవరి 2న చిట్యాల, పెద్దవంగర, చిన్నవంగర, ఉప్పరగూడెం, 3న అవుతాపురం, వడ్డెకొత్తపల్లి, పోచంపల్లి, కొరిపెల్లిలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. మహిళాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, ఇతర పథకాలు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబం అన్ని పథకాలపై ఒకే దరఖాస్తు ఇవ్వొచ్చని తెలిపారు. ఎంపీవో సత్యనారాయణ, ఆర్ఐ లష్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ యాకూబ్ పాషా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సేవకు మారుపేరు వాసవీ క్లబ్

తొర్రూరు, డిసెంబర్ 26: సేవకు మారుపేరు వాసవీ క్లబ్ అని క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి అన్నారు. తొర్రూరు వాసవీ క్ల బ్, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్‌లోని చాంబర్‌ఆఫ్ కామర్స్ భవనంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడ్‌విల్ విజిట్ కార్యక్రమం చేపట్టారు. క్లబ్ అధ్యక్షుడు వజినపల్లి అనిల్‌కుమార్, వనితా క్లబ్ అధ్యక్షురాలు వజినపల్లి దీప నిర్వహణలో చేపట్టిన కార్యక్రమానికి గాయత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం వాసవీ క్లబ్ కేసీజీఎఫ్ సిల్వర్ స్టార్ అన్నపూర్ణ, వాసవీ క్లబ్ కపుల్స్ పేరిట రెండు నూతన క్లబ్‌లను ఏర్పాటు చేశారు. వాసవి క్లబ్ కేసీజీఎఫ్ సిల్వర్ స్టార్ అన్నపూర్ణ అధ్యక్షులుగా మచ్చ సురేశ్, ప్రధాన కార్యదర్శిగా రేణికుంట్ల శివప్రసాద్, కోశాధికారిగా రేవూరి శ్రీనివాస్ నియమితులయ్యారు. వాసవీ క్లబ్ కపుల్స్ అధ్యక్షుడిగా కొమురవెల్లి లింగమూర్తి–మాధవి దంపతులు, ప్రధాన కార్యదర్శులుగా చిదిరాల కృష్ణమూర్తి– విజయలక్ష్మి దంపతులు, కోశాధికారులుగా వెంకటేశ్–భవ్య దంపతులు ఎన్నికయ్యారు. వాసవీ క్లబ్ విద్యాసంకల్ప కార్యక్రమానికి ఆర్థిక చేయూత అందించిన వనమాల నాగేశ్వర్‌రావుకు షీల్డ్ అం దించి సత్కరించారు. క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు గంపా సాంబమూర్తి, గోపారపు రామాఉపేందర్, ప్రొద్దుటూరి గౌరీశంకర్, సామ రామ్మూ ర్తి, మచ్చ సోమయ్య, బిజ్జాల అనిల్, వాసవి క్లబ్ కార్యదర్శి చిదిరాల నవీన్‌కుమార్, కోశాధికారి చీదర మహేశ్, వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి చీదర నీలిమ, కోశాధికారి సీ గీత పాల్గొన్నారు.

అమ్మకు గౌరవ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గాయత్రి

సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రాజేందర్

రేపటి నుంచి ప్రజాపాలన

నర్సింహులపేట, డిసెంబర్ 26: మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహిస్తామని మండల ప్రత్యేక అధికారి, సివిల్ సప్లయ్ జిల్లా అధికారి బీ రాజేందర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేయగా, ఆయన పాల్గొని మాట్లాడారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. 28 ఉదయం పెద్దనాగారం స్టేజీ, ముంగిమడుగు, మధ్యాహ్నం వస్రంతండా, బక్కతండా, 29న ఉదయం లోక్యతండా, బాసుతండా, మధ్యాహ్నం అజ్మీరాతండా, నర్సింహులపేట బంజర, 30న ఉదయం గోపతండా, ఫకీరతండా, మధ్యాహ్నం, గోల్‌బోడ్కతండా, రామన్నగూడెం, జనవరి 2న ఉదయం పడమటిగూడెం, నర్సింహులపేట, మధ్యాహ్నం రూప్లాతండా, కౌసల్యదేవిపల్లి, 3న ఉదయం వంతడపల, కొమ్ములవంచ, మధ్యాహ్నం పెద్దనాగారం, జయపురం, 4న ఉదయం జగ్గుతండా, బొజ్జన్నపేటలో ఎంపీడీవో భారతి, తహసీల్దార్ వివేక్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీవో సోంలాల్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: నిరుపేదల పక్షాన సీపీఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఎదుట కేక్‌కట్ చేసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్ సారథి, రేషపల్లి నవీన్, పాండురంగాచారి, వెంకన్న, సాంబలక్ష్మి, రవి, శ్రావణ్ పాల్గొన్నారు. కురవి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేశ్, సారయ్య, వెంకన్న, ఉప్పలయ్య, మధుసూదన్‌రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు. గార్లలో రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, పోతుల నర్సింహారావు, రాగం రమేశ్, దూపాటి జనార్దన్, కృష్ణమూర్తి, సింగు రమేశ్, దార్ల నాగేశ్, మాగం లోకేశ్ పాల్గొన్నారు. కేసముద్రం జరిగిన వేడుకల్లో పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్ జెండాను ఆవిష్కరించారు. సీపీఐ నాయకులు ఉపేందర్, కాసు సాయిచరణ్, మండ శ్రీను, నరముల యాకయ్య, రాజేందర్, శ్రీను పాల్గొన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ జెండా ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు అబ్దుల్‌రశీద్, పట్టణ కార్యదర్శి మల్లె పాకయ్య, పీ వెంకన్న, నారాయణ, అంజి, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: కేక్‌కట్ చేస్తున్న పార్టీ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314383

అమ్మబడును

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర: 8328620934.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

గురుకుల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా శ్యామల

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26 : టీఎస్ యూటీఎఫ్ అనుబంధ గురుకుల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జే శ్యామలను మంగళవారం పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. టీఎస్ యూటీఎఫ్ నాయకులు మురళీకృష్ణ, షేక్ యాకూబ్ ఆమెకు అభినందనలు తెలిపారు.

'మెపా' జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26 : ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా)జిల్లా అధ్యక్షుడిగా అయోధ్య గ్రామ మాజీ సర్పంచ్ దుండి శ్రీనివాస్‌ను మంగళవారం డివిజన్ అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పులి దేవేందర్, రమణ, అనిల్, గంగరాజు, మురళి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం

గూడూరు, డిసెంబర్26 : ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పాండవుల ఉప్పలయ్య కుటుంబానికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు మంగళవారం 50కిలోల బియ్యాన్ని సాయంగా అందజేశారు. నాగెల్లి వెంకన్న, ఓస రమేశ్, జోగులు, వీరస్వామి, వినయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంలో బియ్యం అందజేత

కేసముద్రం: కోరుకొండపల్లికి చెందిన ఆశ కార్యకర్త ఎడ్ల స్వరూప తల్లి రాధమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా, మంగళవారం గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ రాధమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. దామరకొండ ప్రవీణ్‌కుమార్, బాలకృష్ణారెడ్డి, భూలోక్‌రెడ్డి, ఉపేందర్, మంజుల, మల్లిక పాల్గొన్నారు.

దంతాలపల్లిలో ఆర్థికసాయం..

దంతాలపల్లి: బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన బందారపు నాగమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబానికి స్వయం సేవా సమితి ఆధ్వర్యంలో రూ.8వేల నగదును మంగళవారం అందజేశారు. సేవా సమితి సభ్యులు లింగాల సురేశ్, నెలకుర్తి శ్రీకాంత్, గోలి కీర్తి, మొగలగాని హరీశ్, సుధాకర్ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న భక్తులు

ఘనంగా దత్త జయంతి వేడుకలు

కేసముద్రం, డిసెంబర్ 26: గణపతి స్వచ్ఛిదానంద స్వామీజీ ఆశీస్సులతో శ్రీ దత్త జయంతి వేడుకలను మంగళవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. రైల్వే స్టేషన్ ప్రాంగణంలో అన్నదానం చేశారు. ఏఎస్ఐ కృష్ణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ రాఘవులు, లేగల విజయభాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, ఏకాంతం, లింగమూర్తి, కొప్పుల శంకర్, విజయ్‌కుమార్, భాస్కర్, వీరన్న, శ్రీను, రాజ్‌కుమార్, యాకన్న, సోమేశ్వర్ రాజు, వీరు పాల్గొన్నారు.

ప్రజాపాలనపై సన్నాహక సమావేశం

డోర్నకల్, డిసెంబర్ 26 : డోర్నకల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్న ప్రజాపాలనపై ఎంపీడీవో చలపతిరావు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం ప్రతి గ్రామంలో జరుగుతుందన్నారు. తహసీల్దార్ నాగభవాని, ఏపీఎం శంకర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

ఆరు ఇసుక ట్రాక్టర్లు సీజ్

నెల్లికుదురు, డిసెంబర్ 26 : ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఆరు ఇసుక ట్రాక్టర్లను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్సై క్రాంతికిరణ్ కథనం ప్రకారం.. మండల కేంద్రం–బ్రాహ్మణ కొత్తపల్లి శివారు ఆకేరు వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. వాటిని బుధవారం తహసీల్దార్‌కు అప్పగించనున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి

మరిపెడ, డిసెంబర్ 26 : మున్సిపల్ కేంద్రంలోని షిరిడీ సాయి మందిరంలో దత్తాత్రేయుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం భక్తులకు తల్లాడ సురేశ్‌పావణి, వంశీకృష్ణ, మణిదీప్, తాటికొండ శ్రీనివాస్ అన్నదానం చేశారు.

ఘనంగా బాక్సింగ్ డే

దంతాలపల్లి, డిసెంబర్ 26 : క్రిస్మస్ పండుగ మరుసటి రోజు జరుపుకొనే బాక్సింగ్‌డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఏసు సిలువ, నక్షత్రం (క్రిస్మస్ తార), బహుమతి పెట్టె ఆకారంలో ప్రదర్శన చేశారు. ప్రిన్సిపాల్ పింగిలి వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్ నరేశ్, పీఈటీ కృష్ణ, వార్డెన్ గణేశ్, శ్రీనివాస్, సంధ్య పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

బయ్యారం, డిసెంబర్ 26: మండల కేంద్రానికి చెందిన మాదిరెడ్డి అనిల్‌రెడ్డి స్వామి ఇంటి ఆవరణలో సోమవారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు హాజరయ్యారు. అయ్యప్ప భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పూర్ణ